# దక్షిణ భారతదేశ రాజులు

1. పల్లవుల రాజధాని?

జ. కాంచీపురం

2. పల్లవరాజ్య స్థాపకుడు?

జ. వీరకూర్చవర్మ

3. వాకాటకులకు సమకాలీనులుగా దక్షిణ భారతదేశాన్ని పాలించిన వారు?

జ. పల్లవులు

4. క్రీ.శ.575లో పల్లవ రాజ్యాధికారాన్ని పునరుద్ధరించినవాడు?

జ. సింహవిష్ణువు

5. యుద్ధవీరుడు, సంగీత విద్వాంసుడు, చిత్రకారుడు, నాటకకర్త అయిన పల్లవ రాజు?

జ. మహేంద్ర వర్మ

6. మహేంద్రవర్మ రాసిన వ్యంగ్య నాటకం?

జ. మత్తవిలాస ప్రహసనం

7. మహేంద్ర వర్మ బిరుదులు?

జ. విచిత్ర చిత్తుడు, చిత్రకారపులి

8. గుహాలమాల నిర్మించిన పల్లవ చక్రవర్తి?

జ. మహేంద్రవర్మ

9. చాళుక్య రాజధాని అయిన వాతాపి/బాదామిని దగ్ధం చేసి 'వాతాపికొండ' అని బిరుదు పొందిన పల్లవ రాజు?

జ. మొదటి నరసింహ వర్మ

10. మహాబలిపురం నిర్మించి 'మహామల్ల' అన్న బిరుదు పొందిన వాడు?

జ. మొదటి నరసింహవర్మ

11. మహాబలిపురంలో పంచ పాండవరథాలనే రాతి రథాలను నిర్మించినవాడు?

జ. మొదటి నరసింహవర్మ



SAKSHI

12. పల్లవుల ఆస్థానకవి అయిన ‘భారవి’ రచించిన కావ్యం?
జ. కిరుతార్జునీయం

13. ‘ఘటికలు’ అంటే?
జ. విద్యా కేంద్రాలు

14. పల్లవుల కాలంలో సుప్రసిద్ధ విద్యాలయంగా పేరుగాంచింది?
జ. కాంచీపుర ఘటిక

15. పల్లవులు నిర్మించిన ఆలయాలు?
జ. తిందేవాలయం (మహాబలిపురం)
ఏకాంబరేశ్వర దేవాలయం, వరదరాజ పెరుమాళ్ ఆలయం (కంచి)

16. హిందూ సంస్కృతి ఏ రాజు కాలంలో జావా, సుమిత్రాలకు వ్యాపించింది?
జ. పల్లవులు

17. పల్లవుల పాలనా కాలంలో కాంచీ పట్టణాన్ని దర్శించిన చైనా యాత్రికుడు?
జ. హుయాన్‌త్సాంగ్

18. శాతవాహనులనంతరం దక్షిణ భారతదేశాన్ని సమైక్య పరచి ‘బాదామిని’ రాజధానిగా పాలించింది?
జ. పశ్చిమ చాళుక్యులు

19. బాదామి చాళుక్యుల్లో సుప్రసిద్ధుడు?
జ. రెండవ పులకేశీ

20. పశ్చిమ చాళుక్యుల వంశ స్థాపకుడు?
జ. జయసింహ వల్లభుడు

21. పశ్చిమ చాళక్యులు మొదటగా ఏ ప్రాంతాన్ని పాలించారు?
జ. బీజాపూర్

22. రెండో పులకేశీ విజయాలను వర్ణించిన శాసనం?
జ. ఐహోల్

23. రెండో పులకేశి బిరుదు?
జ. పరమేశ్వర

24. రెండో పులకేశి వేంగి ప్రాంతాన్ని జయించి రాజ ప్రతినిధిగా ఎవరిని నియమించాడు?

జ. కుబ్జ విష్ణువర్ధనుడు

25. పల్లవ మొదటి నరసింహవర్మ ఏ యుద్ధంలో రెండవ పులకేశిని ఓడించాడు?

జ. మణిమంగళ యుద్ధం

26. రెండో పులకేశి కాలంలో చాళుక్య రాజ్యాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు?

జ. హూయాన్‌త్సాంగ్

27. శ్రావణ బెళగొళలోని గోమతేశ్వర విగ్రహం ఏ రాజుల కాలం నాటిది?

జ. చాళుక్యులు

28. వేంగీ చాళుక్య రాజైన రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి?

జ. నన్నయభట్టారకుడు

29. గణితసార సంగ్రహాన్ని రచించిన వాడు?

జ. పావులూరి మల్లన్న

30. కన్నడ 'కవిత్రయం'గా పేరొందిన కవులు?

జ. రన్న, పొన్న, పంప

31. 'విక్రమార్జునవిజయం' ను రచించినవాడు?

జ. పంప

32. 'చంబోబుద్ధి' అనే గ్రంథాన్ని రాసినవాడు?

జ. నాగవర్మ

33. చాళుక్యుల కాలంలో రాష్ట్రంతో సమానమైన పరిపాలన విభాగం?

జ. నాడు

34. గ్రామాల సముదాయాన్ని చాళుక్యులు ఎలా పిలిచేవారు?

జ. విషయం

35. చాళుక్యుల పాలనా కాలంలో గ్రామస్థాయిలో న్యాయపాలన ఎవరు చేసేవారు?

జ. గ్రామాధికారులు

36. చాళుక్యుల కాలంలోని రాష్ట్రాలను ఎలా వ్యవహరించేవారు?

జ. మండలం

SAKSHI

37. చాళుక్యుల కాలంలో పరిపాలనా విభాగాలు(ఆరోహణ క్రమంలో)?
జ. గ్రామం - విషయం - నాడు - మండలం(రాష్ట్రం)

38. శాంత పురాణం, భువనైక రామాభ్యుదయాలను రచించిన వారు?
జ. పొన్నకవి

39. రన్న కవి రాసిన గ్రంథం?
జ. సాహస భీమ విజయం (గదాయుద్ధం)

40. ద్రాక్షారామంలోని భీమేశ్వరాలయాన్ని నిర్మించినవాడు?
జ. చాళుక్య భీముడు

41. తూర్పు చాళుక్యుల రాజధాని?
జ. వేంగి

42. పల్లవులను, పాండ్యులను, రాష్ట్రకూటులను జయించిన తూర్పు చాళుక్య రాజు?
జ. గణగ విజయాధిత్యుడు

43. చోళులతో వైవాహిక సంబంధాన్ని నెరిపిన తూర్పు చాళుక్య రాజు?
జ. రాజరాజ నరేంద్రుడు

44. ఆంధ్ర భాష శాసనాన్ని రాసిన వాడు?
జ. నన్నయ

45. మొదటి కులోత్తుంగుడి కాలంలో చోళులు పోగొట్టుకున్న ప్రాంతం?
జ. శ్రీలంక

46. చాళుక్య - చోళ రాజ్య స్థాపకుడు?
జ. మొదటి కులోత్తుంగుడు

47. కళ్యాణి చాళుక్యుల రాజధాని?
జ. కళ్యాణి(బీదర్)

48. ఏ రాజు కాలంలో చాళుక్యులు 'కళ్యాణి'ని రాజధానిగా చేసుకొని పాలించారు?
జ. మొదటి సోమేశ్వరుడు

49. కళ్యాణ చాళుక్యుల ఆస్థాన కవి అయిన బిల్హణుడు రాసిన గ్రంథం?
జ. విక్రమ దేవ చరిత్ర

SAKSHI

50. 'కవిచక్రవర్తి' అన్న బిరుదు కలవాడు?

జ. రన్నకవి

51. చోళ సామ్రాజ్యాన్ని స్థాపించినవాడు?

జ. విజాయాలయుడు

52. విజయాలయుడు ఎవరికి సామంత రాజుగా ఉండేవాడు?

జ. పల్లవులకు

53. చోళుల రాజధాని?

జ. తంజావూరు

54. పాండ్య, కేరళ, సింహళ రాజులను ఓడించిన చోళరాజు?

జ. రాజరాజు

55. శ్రీ విజయ సామ్రాజ్యంతో స్నేహ సంబంధాలు నెరిపిన చోళరాజు?

జ. రాజరాజు

56. తంజావూర్‌లోని బృహదీశ్వరాలయాన్ని నిర్మించినవాడు?

జ. రాజరాజు

57. రాజేంద్రచోళుడి బిరుదు?

జ. గంగైకొండ

58. శ్రీవిజయ సామ్రాజ్యాన్ని జయించిన వాడు?

జ. రాజేంద్రుడు

59. రాష్ట్రకూటుల మూలపురుషుడు?

జ. దంతి దుర్గుడు

60. ఎల్లోరాలో కైలాస గుహల మాలను నిర్మించినవాడు?

జ. మొదటి కృష్ణుడు(రాష్ట్రకూటరాజు)

61. శాంతి ప్రియుడైన రాష్ట్రకూటరాజు?

జ. అమోఘ వర్షుడు

62. అమోఘ వర్షుడు కట్టించిన నూతన రాజధాని?

జ. మన్యఖేటం

63. అరబ్బు యాత్రికుడైన సులేమాన్ కొనియాడిన రాష్ట్రకూటరాజు?
జ. అమోఘవర్షుడు

64. అమోఘవర్షుడు రాసిన గ్రంథం?
జ. కవిరాజమార్గం

65. ముస్లింలకు మసీదులను కట్టుకోవడానికి అనుమతిచ్చిన వారు?
జ. రాష్ట్రకూటులు

66. స్వతంత్ర యాదవ రాష్ట్రం స్థాపించినవాడు?
జ. భిల్లముడు

67. యాదవ రాజుల్లో ప్రముఖుడు?
జ. సింఘనుడు

68. దక్షిణ భారతదేశంలో తురుష్కుల దాడి మొదటిగా ఎవరిపై జరిగింది?
జ. యాదవులపై

69. యాదవ రామచంద్ర దేవుణ్ని ఓడించిన ఢిల్లీ సుల్తాన్?
జ. అల్లావుద్దీన్ ఖిల్జీ

70. మహ్మద్ బిన్ తుగ్లక్ చేతిలో ఓడిపోయిన కాకతీయరాజు?
జ. ప్రతాపరుద్రుడు

71. కాకతీయుల ముఖ్యరేవు పట్టణం?
జ. మోటుపల్లి

72. రుద్రమ దేవి కాలంలో కాకతీయ రాజ్యాన్ని సందర్శించిన వెనిస్ యాత్రికుడు?
జ. మార్కొపోలో

73. 'నృత్య రత్నావళి' అనే నాట్య శాస్త్ర గ్రంథాన్ని రాసినవాడు?
జ. జాయపసేనాని

74. కాకతీయుల కాలంలో బాగా ప్రచారం పొందిన మతం?
జ. వీరశైవం